TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 190 మంగళవారం 04-03-2025 పేజీలు : 06 వేల : 05/-

## మహిళలను మోసం చేస్తే కాంగ్రెస్ ను మట్టికలిపిస్తాం

- మహిళల ఆగ్రహాన్ని చవి చూడకముందే హామీలు అమలు చేయండి
- హామీలపై ప్రకటన చేయకపోతే సోనియా గాంధీకి లక్షలాది పోస్టు కార్డులు పంపిస్తాం
- మార్చి 8లోపు మహిళలకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాల్సిందే
- మహిళా లోకంతో ఆటలాడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు
- తప్పుడు హామీలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం
- పోస్టు కార్డు ఉద్యమాన్ని మొదలుపెట్టిన ఎమ్మెల్సీ కవిత





**హైదరాబాద్ (మన వెలుగు ) మార్చి 03 :** కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా లోకాన్ని మోసం చేయాలని ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీని మట్టికరిపిస్తామని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీలోగా మహిళలకు నెలకు రూ 2500 ఇవ్వడంతో పాటు అన్ని హామీలపై కార్యాచరణ ప్రకటించాల్సిందేనని డిమాండ్ చేశారు. వరంగల్ లో ఏర్పాటు చేయనున్న విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవీ పేరు పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. మహిళలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 10 వేల పోస్టు కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ ...హామీల అమలుపై మార్చి 8 లోగా ప్రకటన చేయకపోతే 10 వేల మంది మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామని, అన్ని గ్రామాల్లో మహిళలకు కూడగట్టి లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తామని తేల్చిచెప్పారు. "ఏ సోనియా గాంధీ పేరు చెప్పి కాంగ్రెస్ పార్టీ మహిళల ఓట్లు వేయించుకుందో.... అదే సోనియా గాంధీకి లక్షలాది పోస్టు కార్డులను పంపిస్తాం" అని స్పష్టం చేశారు. మహిళలకు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని, మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోందని, మహిళలను మభ్యపెట్టి మోసం చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తు చేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర లేదని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణకు చెందిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో మహిళా అంశాలపై ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. కాగా. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనకు... ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్ కు పోలిక లేదని విమర్శించారు. "ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్పా పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశం లేదు. మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లాకు ఒక పెట్రోల్ పంపును ఏర్పాటు చేయిస్తే ఆ జిల్లాలో ఉండే వేలాది మంది మహిళా సంఘాల సభ్యులందరికీ పెద్దగా లాభం ఉండదు. కాబట్టి మహిళలకు నెలకు రూ 2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెట్టాలి. అప్పుడు ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుంది" అని వ్యాఖ్యానించారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలని, ఈ పథకాలన్నింటినీ మార్చి 8న ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతోందని ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఎగ్గొట్టిందని ఆరోపించారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ 20 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కాబట్టి వడ్డీ రాయితీ బకాయిలు విడుదలతో పాటు రుణ పరిమితిని 20 లక్షలకు పెంచాలని, అభయహస్తం నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కిట్ పంపిణీని నిలిపివేసి కాంగ్రెస్ పార్టీ మానవత్వాన్ని మంటకలిపిందని మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై నేరాల శాతం 20 శాతం పెరిగాయని డీజీపీ వెల్లడించారని, ఆడబిడ్డలకు రక్షణపై ప్రభుత్వం సమీక్షించి ప్రకటన చేయాలని సూచించారు. అలాగే, మహిళా కార్మికులను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన సదుపాయాలు కల్పించడం లేదని, మహిళా కార్మికులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించాలని ప్రతిపాదించారు. అంగన్ వాడీ కార్మికుల జీతాలను పెంచుతామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని ఆరోపించారు. అంగన్ వాడీ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రభుత్వం ధాంబికాలు పలుకుతోందని, కానీ ఆ పోస్టులను కేసీఆర్ హయాంలోనే సృష్టించారని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఆడపిల్లలకు ఫీజు రియింబర్స్ మెంట్ చేయడం లేదని, దదాంతో తల్లిదండ్రులు వారిని చదువు మానిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ అన్ని అంశాలపై దృష్టి పెట్టి సమస్యలను, డిమాండ్లను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు.

## తెలంగాణ సర్కార్ భేష్: జాతీయ రైతు సంఘాలు

తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వం కొనసాగుతోందన్నారు జాతీయ రైతు సంఘాల నాయకులు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన జాతీయ రైతు సంఘాల నాయకుల బృందం.. రెండు రోజులుగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ఈరోజు బిఆర్కే భవన్ లోని వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ను కలిసింది. రాష్ట్రంలో రైతులు, వ్యవసాయ కోసం అమలవుతున్న పథకాలపై ఆరా తీశారు. ప్రధానంగా దేశంలో ఎక్కడా లేనివిదంగా రాష్ట్రంలో ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ పథకం ద్వారా రైతులు రుణ విముక్తులయ్యారని రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి.. జాతీయ రైతుసంఘం బృందానికి వివరించారు. అదేవిదంగా సన్నాలకు 500 రూపాయల బోనస్ ద్వారా రాష్ట్రంలో సన్నాల సాగు అమాంతం పెరిగిందని దాని ద్వారా రైతులు ఆర్థికంగా ఎదుగుతున్నట్లు తెలిపారు. ఇక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలు కూడా వివరించారు. జాతీయ రైతు సంఘం నేతలు సైతం రెండు రోజులుగా రాష్ట్రంలో పర్యటించిన విషయాలపై కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కేవీఎన్ రెడ్డి, భవానీ రెడ్డి, గడుగు గంగాధర్ తో చర్చించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని జాతీయ రైతు సంఘాల నాయకులు కొనియాడారు. తెలంగాణకు వచ్చిన జాతీయ రైతు సంఘాల నాయకులను సన్మానించింది రైతు కమిషన్.



## విద్యా వ్యవస్థ ముఖచిత్రం మారాలి - మంత్రి శ్రీధర్ బాబు




ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడం ద్వారా పాఠశాల విద్య ముఖచిత్రాన్ని సమూలంగా మార్చాలని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. సోమవారం నాడు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. యోగితా రాణా ఇతర ఉన్నతాధికారులతో విద్యాసంస్కరణలపై సమీక్ష నిర్వహించారు. ఒకప్పుడు ప్రపంచానికి ప్రతిభావంతులను అందించిన ప్రభుత్వ స్కూళ్లు ఎందు వల్లనో ఇప్పుడా పరిస్థితిలో లేవని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు. ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడలేక పోతున్నామని దీనికి దారితీసిన కారణాలపై అధ్యయనం చేసి మార్పులకు శ్రీకారం చుట్టాలని శ్రీధర్ బాబు సూచించారు. " స్కూళ్లలో మౌలిక సదుపాయాలు మరింత మెరుగు పర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు కూడా అత్యుత్తమ చదువులను అందించాలని సిఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఇందుకు అనువైన పరిస్థితులను విద్యాశాఖ కల్పించాలి. గుజరాత్ నుంచి ఏటా 30- 40 మంది ప్రభుత్వ ఉపాధ్యాయాలు సింగపూర్ కు వెళ్లి ఉన్నత శిక్షణ పొంది వస్తున్నారు. ఆ తరహా ప్రయత్నం మనవద్ద కూడా జరగాలి. ఫిన్లాండ్, ఫ్రాన్స్, యుకెలలోని విద్యాప్రమాణాలపై అధ్యయనం చేసి మన వద్ద కూడా ఆ స్థాయి విద్యను ప్రవేశ పెట్టాలి. పాఠ్యాంశాలను మార్చాలి. సింగపూర్ ప్రభుత్వం మన దగ్గర ప్రపంచస్థాయి విద్యా సంస్థలను ఏర్పాటు చేయడానికి అంగీకరించింది. త్వరలోనే సింగపూర్ బృందం పర్యటిస్తుంది. మన ఉపాధ్యాయులను కూడా ఇతర దేశాలకు పంపించి నైపుణ్యాలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది". దానికి సంబంధించిన విధివిధానాలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఉన్నతాధికారులను ఆదేశించారు. "వచ్చే 2-3 ఏళ్లలో మన విద్యావిధానంలో సమూల మార్పులు జరగాలి. విద్యపై ఎంతో ఖర్చు పెడుతున్నా ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. ఢిల్లీలోని ప్రభుత్వ స్కూళ్ళను పరిశీలించి అందులో మెరుగైన విధానాలను అమలు చేసే విషయం పరిశీలించాలని శ్రీధర్ బాబు ఆదేశించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సును కర్రికులమ్ లో భాగం చేయాలి:'కింది తరగతుల నుంచే విద్యార్థులకు కృత్రిమ మేధపై అవగాహన కల్పించాలి. హైస్కూలు స్థాయిలో దానిని వినియోగించి తెలివితేటలను పెంచుకునేలా చూడాలి. భేషజాలకు పోకుండా కన్సల్టెంట్ల సేవలను తీసుకోవాలి. మన ఆలోచనల కంటే వారి సూచనలు వాస్తవికంగా ఉంటాయి. ఒకప్పుడు డిఇఓలు తరచూ స్కూళ్లను తనిఖీ చేసేవారు. ఎంఇఓలు కూడా ఇతర పనులు చేస్తున్నారు తప్ప విద్యాప్రమాణాలు పెంచే ప్రయత్నం జరగటం లేదు. స్కూళ్లలో వకృత్వ పోటీలు జరిగేవి. విద్యార్థులను పిక్నిక్ లకు తీసుకెళ్లేవారు. ఎక్సకర్షన్లు ఉండేవి. ప్రైవేటు స్కూళ్లలో ఇవన్నీ జరగుతున్నాయి. వచ్చే తరం పిల్లలకు మనం ప్రపంచస్థాయి విద్యను అందించగలిగితేనే వాళ్లు పోటీ ప్రపంచంలో మనగలగుతారు. ఈ విషయాన్ని గుర్తెరిగి సమూల మార్పులకు దారి వేయాలి అని శ్రీధర్ బాబు సూచించారు. సమీక్షా సమావేశంలో పాఠశాల విద్య డైరెక్టర్ ఇ. వెంకట నర్సింహారెడ్డి, అదనపు డైరెక్టర్ లింగయ్య, ఓపెన్ స్కూల్ డైరెక్టర్ శ్రీహరిలు పాల్గొన్నారు.

## ఎస్ఎల్బిసి ప్రమాద ఘటన హైకోర్టులో విచారణ

**హైదరాబాద్ మార్చి 3 :** ఎస్ఎల్బిసిలో ప్రమాదం జరిగి దాదాపు పది రోజులు అవుతున్న విషయం తెలిసిందే. తాజాగా సిఎం రేవంత్ రెడ్డి కూడా ఘటన స్థలికి వెళ్లి సహాయకచర్యలకు పరిశీలించారు. మరోవైపు కొందరు ప్రతిపక్ష నేతలు ఈ ఘటనకు సంబంధించి ప్రభుత్వాన్ని విమర్శిస్తూనే ఉన్నారు. తాజాగా ఈ ప్రమాద ఘటన హైకోర్టుకు చేసింది. ఎస్ఎల్బిసి ఘటనపై హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ అనే సంస్థ టన్నెల్లో చిక్కుకున్న వాళ్లని సురక్షితంగా బయటకు తీసుకురావాలి అంటూ.. ఈ పిల్ను దాఖలు చేసింది.ప్రమాదం జరిగి ఇన్ని రోజులైనా కార్మికుల ఆచూకీ తెలియకపోవడాన్ని కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది. అయితే దీనిపై తెలంగాణ ప్రభుత్వ అడ్వకేట్ జనరల్(ఎజి) సుదర్శన్ రెడ్డి తమ వాదనలు వినిపించారు. ఆర్మీ, సింగరేణి రెస్క్యూ, ఎన్డీఆర్ఎఫ్ బలగాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని ఆయన తెలిపారు. 24 గంటలూ సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం సహాయక చర్యలను పరిశీలిస్తుందని చెప్పి వివరాలను హైకోర్టు నమోదు చేసి.. పిల్పై విచారణను ముగించింది.

# కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలి

- గోదావరిలో తెలంగాణ నికర జలాల వాటా తేల్చాలి
- పాలమూరు-రంగారెడ్డి, సీతారామ, సమ్మక్క సాగర్ ప్రాజెక్టులకు క్లియరెన్స్‌లు ఇవ్వండి
- తెలంగాణ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేయండి
- జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



**ఢిల్లీ:** కృష్ణా నది జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కృష్ణా నది పరివాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. గోదావరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలు తేల్చిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రి పాటిల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం సాయంత్రం భేటీ అయ్యారు. కృష్ణా, గోదావరి నది జలాలకు సంబంధించి తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలోనూ ఆయా వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) పక్షపాతంగా ఆంధ్రప్రదేశ్‌కు 66, తెలంగాణకు 34 శాతం నీటి కేటాయింపులు చేసిందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఏళ్లుగా తాము నష్టపోతున్నామని, ఈ ఏడాది సైతం ఆంధ్రప్రదేశ్ తమకు కేటాయించిన మొత్తానికి మించి నీరు తరలించుకుపోయిందన్నారు. ఇక ముందు తమ వాటాకు మించి కృష్ణా నది నీటిని ఏపీ తరలించుకొని పోకుండా చూడాలన్నారు. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలీ మెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని తామే భరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా అనుమతుల్లో ఆలస్యం చేస్తున్నారని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. అదే సమయంలో న్యాయస్థానాల పరిధిలోని అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారన్నారు. సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు మాత్రం అనుమతులు ఇవ్వలేదన్నారు. ఈ మూడు ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), సాంకేతిక సలహా మండలి (టీఏసీ) నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి–బనకచర్ల అనుసంధాన పథకానికి రూపకల్పన చేసిందని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ పథకానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కేంద్ర జల సంఘం, గోదావరి నది యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతి పొందలేదన్నారు. గోదావరిపై తాము చేపట్టిన సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటి వరకు అనుమతులు ఇవ్వలేదన్నారు. గోదావరి నదిలో తెలంగాణకు సంబంధించి నికర జలాల వాటాలు తేల్చాలని, గోదావరిపై తెలంగాణ చేపడుతున్న ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. అలా చేయకపోతే ఆయకట్టు స్థిరీకరణ పేరుతో తాము నష్టపోతామని, కృష్ణా డెల్టా ఆయకట్టును చూపి కృష్ణా జలాల్లో తెలంగాణకు నష్టం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్న అపెక్స్ కౌన్సిల్‌లోనూ ఏపీ గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు ఎటువంటి చర్చ జరగలేదని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పాలమూరు–రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల, మోడి కుంట వాగు, చనాఖా కొరటా బ్యారేజీ (డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్), చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు సత్వర సాగు నీటి ప్రయోజన పథకం (ఏఐబీపీ).. పీఎంఆర్‌పీ 2024 కింద తగిన ఆర్థిక సహాయం అందజేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సాగు నీటి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేసేందుకు మౌలిక వసతుల అభివృద్ధి కింద 50 సంవత్సరాలు పాటు వడ్డీలేని రుణాలు తెలంగాణకు ఇవ్వాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఓ అండ్ ఎం) విజయ్ భాస్కర్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే వేసవి కాలం దృష్ట్యా నీటివసతి ఏర్పాట్లపై, అగ్ని మాపక భద్రతా జాగ్రత్తలపై ముందస్తు చర్యలు

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్



భద్రత, సమయపాలన లోడింగ్ రైల్వేలకు మూడు కీలక అంశాలని ఈరోజు జరిగిన భద్రతా సమీక్ష సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ పేర్కొన్నారు .దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ గారు రాబోయే వేసవి కాలం మరియు రైలు కార్యకలాపాల భద్రతను దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని ఈ రోజు అనగా మార్చి03 , 2025 న సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ శ్రీ నీరజ్ అగ్రవాల్ గారు, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్లు అనగా సికింద్రాబాద్ , హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి. ఆర్. ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షాసమావేశంలో పాల్గొన్నారు. రాబోయే వేసవి కాలం దృష్ట్యా స్టేషన్లు, రైళ్లు మరియు రైల్వే కాలనీలలో తగినంత నీటి వసతులు ఉండేలా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని శ్రీ అరుణ్ కుమార్ జైన్ అన్ని విభాగాలకు సూచించారు. వేసవిలో రైల్వే ప్రాంగణంలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా నిరోధించడానికి అగ్నిమాపక భద్రతా ఆడిట్‌లు, పరికరాల నిర్వహణ మొదలైన అన్ని అగ్నిమాపక భద్రతా జాగ్రత్తలను పాటించాలని ఆయన ఆదేశించారు. స్టేషన్లు మరియు రైళ్లలో ఏసీలు మరియు వాటర్ కూలర్ల నిర్వహణను సమీక్షించాలని, ఏవైనా చిన్న చిన్న లోపాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే మరమ్మతులు చేయాలని ఆయన సూచించారు.జనరల్ మేనేజర్ రైలు కార్యకలాపాల నిర్వహణ సజావుగా నడపడంపై వివరణాత్మక సమీక్ష కూడా నిర్వహించారు. భద్రత, సమయపాలన మరియు లోడింగ్ అనేవి భారతీయ రైల్వేలకు మూడు ముఖ్యమైన అంశాలని, వీటిని సజావుగా కొనసాగించడానికి అన్ని రకాల చర్యలు చేపట్టాలని సూచించారు. రైలు కార్యకలాపాల సమయపాలనను మరింత మెరుగుపరచడానికి అన్ని విధాలా చర్యలు చేపట్టాలని ఆయన అన్ని విభాగాలను ఆదేశించారు. జోన్ అంతటా నిర్వహిస్తున్న వివిధ భద్రతా డ్రైవ్‌ల స్థితిని జనరల్ మేనేజర్ సమీక్షించారు. రైళ్లు సజావుగా నడిచేలా అన్ని మార్గదర్శకాలను పాటించాలని మరియు అన్ని భద్రతా చర్యలను ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు లేదా అసురక్షిత పరిస్థితులను నివారించడానికి క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కల్పించడానికి క్రమం తప్పకుండా భద్రతా డ్రైవ్‌లను కొనసాగించాలని ఆయన అధికారులకు తెలియజేశారు.

# తిరుపతిలో రూ. వెయ్యి కోట్లతో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఏర్పాటు

**అమరావతి మార్చి 3 :** ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యంతో తిరుపతిలో రూ. వెయ్యి కోట్లతో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఏర్పాటు చేశామని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తిరుపతిలో మొట్టమొదటిసారిగా గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్లాంట్ నిర్వాహకులతో సిఎం చర్చించారు. దీనికి సంబంధించిన వీడియోను తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. అందులో ఇలా రాసుకొచ్చారు. “ భారతదేశంలో క్లీన్ ఎనర్జీ భవిష్యత్తు కోసం ఆంధ్ర ప్రదేశ్ ఒక ధైర్యమైన దృష్టిని కొనసాగిస్తుంది. గ్రీన్ హైడ్రోజన్ సాంకేతికత కార్బన్ ఉద్గారాలను తగ్గిస్తుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఎపిని కేంద్రంగా చేసే లక్ష్యానికి ఇది తొలి అడుగు” అని చంద్రబాబు పేర్కొన్నారు.

# అభయారణ్యంలో ఎలివేటెడ్ కారిడార్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్




**హైదరాబాద్ (మన వెలుగు) మార్చి 03 :** తెలుగు రాష్ట్రాల మధ్య హైదరాబాద్–శ్రీశైలం–నంద్యాల ప్రాంతాలకు ప్రయాణించేవారికి గుడ్‌న్యూస్. ఈ మార్గంలో కొత్తగా ఎలివేటెడ్ కారిడార్ అందుబాటులోకి రానుంది. ఈ కారిడార్ పూర్తయితే.. తెలంగాణ–ఏపీ మధ్య ప్రయాణం 45 నిమిషాలు తగ్గుతుంది. ఈ ప్రాజెక్ట్ డీటెయిల్స్ ఏంటి..? ఎంత ఖర్చవుతుంది..? ఆసక్తికర విషయాలను తెలుసుకోండి..తెలుగు రాష్ట్రాల మధ్య హైదరాబాద్–విజయవాడ హైవే తర్వాత ఎక్కువగా హైదరాబాద్–శ్రీశైలం హైవేపై రాకపోకలు సాగిస్తుంటారు. రాయలసీమ ప్రాంతానికి వెళ్లేవారితో పాటుగా.. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లేవారు ఈ హైవే పైనే వెళ్తుంటారు. ఈ రహదారిపై పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ మార్గాన్ని విస్తరించేందుకు డిసైడ్ అయ్యారు. 125 కిలోమీటర్ల పొడవుతో ఉన్న ఈ జాతీయ రహదారి.. నల్లమల ఫారెస్ట్ అమ్రాబాద్ పులుల అభయారణ్యం మీదుగా వెళ్లనుంది. ఇందులో 62 కిలోమీటర్ల దూరం రెండు లేన్ల ఘాట్లతో ఇరుకుగా ఉంది. దీంతో ప్రస్తుతం వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఎదురవతున్నాయి. ఈ ప్రాంతంలో టర్నింగ్‌ల కారణంగా.. వన్యప్రాణులు కూడా యాక్సిడెంట్ బారిన పడుతున్నాయి. దానికి తోడు హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి దూరం కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టారు. ఈ కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# మధిర నియోజకవర్గానికి కొత్త ఆసుపత్రులు

## - భట్టి విక్రమార్కకు మధిర నియోజకవర్గ ప్రజల కృతజ్ఞతలు





GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Health, Medical and Family Welfare Department - Establishment of (50) bedded Community Health Centre at Yerrupalem, Khammam district - Administrati[ve]
Sanction - Accorded - Orders- Issued.

HEALTH, MEDICAL & FAMILY WELFARE (I) DEPARTMENT

G.O.Rt.No.64 Dated:24.02.2025
Read:-

From the Commissioner, T.V.V.P., Lr. Rc.No.634/PLG-III/2024, Dated: 03.12.2024

ORDER:

In the reference read above, the Commissioner, Telangana Vaidya Vidha[na] Parishad, Hyderabad proposed to establish a (50) bedded Community Health Cen[tre] at Yerrupalem, Khammam district, with a non recurring expenditure of Rs.22 crore towards civil works and equipment under the Head of Account "2210-01-1[10-] 25-36-310-312 Assistance to TVVP" for upgradation of hospital.

2. After examination of the matter, Government hereby accords administrat[ive] sanction for Rs.22.00 crore for establishment of (50) bedded Community Hea[lth] Centre at Yerrupalem, Khammam district towards non-recurring expenditure (c[ivil] works and equipment).

3. The expenditure shall be met from Head of Account "2210-01-110-25-36-3[10-] 312" Assistance to TVVP" for upgradation of hospital.

4. The Commissioner, Telangana Vaidhya Vidhana Parishad, Hyderabad s[hall] take action in the matter accordingly.

GOVERNMENT [OF TELANGANA]
ABST[RACT]

Health, Medical and Family Welfare Dep[artment] Community Health Centre at Mudhigon[da] Sanction - Accorded - Orders- Issued

HEALTH, MEDICAL & FAMIL[Y WELFARE]

G.O.Rt.No.65

From the Commissioner, T[...] Dated: 03.12.2024.

ORDER:

1. In the reference read above, C[ommissioner] Parishad, Hyderabad proposed to establis[h] at Mudhigonda, Khammam district, wit[h] crore towards civil works and equipment 25-36-310-312 Assistance to TVVP" for upg[radation]

2. After examination of the matter, G[overnment] sanction for Rs.22.00 crore for establish[ment] Centre at Mudhigonda, Khammam distric[t] works and equipment).

3. The expenditure shall be met from [...] 312" Assistance to TVVP" for upgradation [...]

4. The Commissioner, Telangana Vaid[hya] action in the matter accordingly.

**మధిర (మన వెలుగు) మార్చి 03 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మరియు ఏర్రుపాలెం మండలాల్లో 50 పడకల ఆసుపత్రులను మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఒక్కో ఆసుపత్రి నిర్మాణానికి 22 కోట్ల రూపాయల వ్యయం కేటాయించబడింది. ఈ నిర్ణయం స్థానిక ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఎంతో దోహదపడనుంది. ఈ పురోగతికి మార్గదర్శకత్వం అందించిన మధిర శాసనసభ్యులు లితెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లుకు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఆయన నాయకత్వంలో మధిర నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా ప్రయాణిస్తోంది. కొత్త ఆసుపత్రులు నిర్మాణం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలను పొందగలుగుతారు. ఆసుపత్రుల మంజూరుతో, మెరుగైన వైద్య సదుపాయాలు, అత్యవసర చికిత్స, తగినంత వైద్య సిబ్బంది అందుబాటులోకి వస్తారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య స్థితిలో గొప్ప మార్పు చోటుచేసుకుంటుంది. ఈ నిర్ణయానికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, భట్టి విక్రమార్క నాయకత్వాన్ని అభినందిస్తున్నారు. ప్రజలకు మేలు కలిగించే ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మరెన్నో కొనసాగాలని ఆకాంక్షిస్తూ భట్టి విక్రమార్కకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్న మధిర నియోజకవర్గ ప్రజలు.

# రంగంలోకి మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్ (మన వెలుగు) మార్చి 03 :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ కార్యచరణ చేపట్టారు. అందులోభాగంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా వరుస సమీక్షాలను ఆమె నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలకు మెదక్, సాయంత్రం 5.00 గంటలకు మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఆమె అధ్యక్షతన సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే బుధవారం ఉదయం 11.00 గంటలకు కరీంనగర్, మధ్యాహ్నం 2.00 గంటలకు ఆదిలాబాద్, సాయంత్రం 5.00 గంటలకు పెద్దపల్లి పార్లమెంట్ల వారీగా నియోజకవర్గాల నేతలు పార్టీ కేడర్‌తో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. మరోవైపు.. వరుసగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతోన్నాయి. ఈ ఎన్నికలు పూర్తయిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అలాగే పార్టీ ఫిరాయింపుల కారణంగా.. ఉప ఎన్నికల వచ్చే అవకాశముంది. ఆ యా ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించే అవకాముందని సమాచారం. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. అలాంటి వేళ.. జిల్లాల్లో నియోజకవర్గాల స్థాయిలో ఉన్న లోపాలను ఎలా సరి చేసుకోని ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించ వచ్చు. ఇంకోవైపు.. తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల బాధ్యురాలిగా ఇటీవల మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టారు. ఆ క్రమంలో ఆ బాధ్యతలు చేపట్టేందుకు తొలిసారిగా ఆమె హైదరాబాద్ వచ్చారు. తన వస్తున్న సందర్భంగా నగరంలో భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని సూచించారు. అలాగే గాంధీ భవన్‌తోపాటు ఆ ప్రాంగణంలో పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఫొటోలు మాత్రమే ఉండాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఈ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని పార్టీ కేడర్‌కు పీసీసీ అధినేత మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. అదీకాక.. ఈ బ్యానర్లు, ఫ్లెక్సీల వల్ల పార్టీ గెలుపు అసాధ్యమని ఇటీవల జరిగిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె స్పష్టం చేశారు. ప్రజల మధ్య వెళ్లి.. వారి సమస్యలను తెలుసుకొని.. వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని వారికి పార్టీ వ్యవహారాల బాధ్యులు మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు. ఇటీవల వరకు తెలంగాణ రాష్ట్రంలో పార్టీ వ్యవహరల బాధ్యురాలిగా దీపా దాస్ మున్షీ ఉన్నారు. ఆమె స్థానంలో మీనాక్షి నాటరాజన్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల నియమించిన సంగతి తెలిసిందే.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY
TEL:T/TG/2024/0814



# సీఎం మార్పు తథ్యం

## - ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్ (మన వెలుగు) మార్చి 03:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇన్‌చార్జీ మారిందంటే ఇంకా మారేది సీఎం రేవంత్ రెడ్డేనని ఆయన స్పష్టం చేశారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 'మిషన్ సీఎం చేంజ్' టాస్క్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించారని తెలిపారు. అయితే గతంలో తాను ఇదే విషయాన్ని స్పష్టం చేశానని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి డిసెంబర్‌లోపు ముఖ్యమంత్రి మార్పు తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. కుంభకోణాలతోపాటు ఇతర ట్యాక్స్‌లపై కాంగ్రెస్ పార్టీలో కథలు, కథలుగా చెప్పుకొంటున్నారన్నారు. అయితే కేబినెట్‌లో కలహాలు నడుస్తున్నాయని తెలిపారు.ఆడబిడ్డల ఆశీర్వాదం అంటే తెలంగాణ ఆడబిడ్డలు కాదని.. ఢిల్లీ ఆడబిడ్డ మీనాక్షి నటరాజన్ చేతిలో తన భవిష్యత్తు ఉందని రేవంత్ రెడ్డి చెప్పకనే చెప్పారంటూ ఆయన వ్యంగ్యంగా అన్నారు. సీఎం మార్పుపై గ్రౌండ్ ప్రిపేర్ చేయడానికి మీనాక్షి నటరాజన్ తెలంగాణకు వచ్చారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మార్చి కేబినెట్‌లోని ఓ నేతలకు ఆ బాధ్యతను అప్పగిస్తారని వివరించారు. మొన్నటి వరకు కన్వర్టెడ్ బీసీ అన్నారని ఆయన గుర్తు చేశారు.ఇక సీఎం రేవంత్ రెడ్డి నరం లేని నాలుక ... ఎప్పుడు ఏమైనా మాట్లాడుతాడంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారుతో పాటు కేబినెట్‌సైతం గాడి తప్పిందని విమర్శించారు. మంత్రులు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉన్నారన్నారు. రాజు.. సామంత రాజు తరహాలో వ్యవహరిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఒక్క మంత్రి సైతం తనను లెక్క చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పుకున్నారని గుర్తు చేశారు.ఫిబ్రవరి 17వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లాడని... దాదాపు ఆరేడు నెలల తర్వాత పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇచ్చారని వివరించారు. ఆ తర్వాత బయటకు వచ్చి ఎవరో తన కుర్చీపై కన్నేశారని చెప్పడమంటే.. రాహుల్ గాంధీ ఎలాంటి ఇండికేషన్ ఇచ్చారో అర్థమవుతుందన్నారు. కొందరు మంత్రులు తన సీఎం కుర్చీపై కన్నేశారని.. కేబినెట్ మంత్రులు తన మాట వినడం లేదన్నారు. సీఎంను పని చేయనీయకుండా, ఆయన కుర్చీపై కన్నేసిందెవరని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు.భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు.. ఈ కుర్చీపై కన్నేశారా? అని సందేహం వ్యక్తం చేశారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డికి వారు సహకరించడం లేదా? అని సందేహం వ్యక్తం చేశారు. వీరి మధ్య మూటల పంచాయితితోనేనా లేక మరేదైనా కారణముందా? అని ప్రశ్నించారు. ఆ క్రమంలోనే సీఎంను ఎస్ఎల్బీసీ వద్దకు రానీయ లేదన్నారు. తాము వెళ్లి స్టేట్‌మెంట్ ఇస్తే.. ఆ తర్వాత 8 రోజులకు దుర్ఘటన చోటు చేసుకున్న ప్రాంతానికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారన్నారు.సీఎంకు ఎక్కడికక్కడ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెక్ పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని ఎప్పటి సమాచారాన్ని అప్పుడు ఢిల్లీకి చేరవేస్తున్నది ఉత్తమ్ కుమార్ రెడ్డి అని ఆ పార్టీ నేతలే అనుకుంటున్నారన్నారు. అంతేకాదు.. సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీలో అపాయింట్‌మెంట్ దొరకకుండా చేస్తున్నది సైతం ఉత్తమ్ కుమార్ రెడ్డేనని ఆ పార్టీ నేతలే చెబుతున్నారని గుర్తు చేశారు.తెలంగాణలో పార్టీ ఇన్‌ఛార్జిని మార్చడంలో ప్రధాన భూమిక, మాస్టర్ ప్లాన్ అంతా ఉత్తమ్ కుమార్ రెడ్డిదేనని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డితో గిఫ్ట్‌లు తీసుకొని సపోర్ట్ చేస్తుందని ఓ చర్చ సైతం పార్టీలో సాగుతోందన్నారు.

# చివరి ఆయకట్టు వరకు రైతులకు

## సాగు నీరు సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని


### - రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి




**గద్వాల్ (మన వెలుగు) మార్చి 03 :** సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునేలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు. రాబోయే 10 రోజుల పాటు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలను రెగ్యులర్ గా చెక్ చేయాలని, జిల్లాలోని ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్ లను తనిఖీ చేసేందుకు టాస్క్ ఫోర్స్ తనిఖీలు నిర్వహించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ట్రాన్స్కో చీఫ్ ఇంజనీర్ భాస్కర్, ఇరిగేషన్ ఈ ఈ రహీముద్దీన్, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, హార్టికల్చర్ అధికారి అక్బర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్ కి వెళ్లే రహదారి కబ్జాకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోండి

## - మున్సిపల్ కమిషనర్ కు బిజెపి నేత మాసం గణేష్ ఫిర్యాదు



**కరీంనగర్ (మన వెలుగు) మార్చి 03 :** కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ 9వ డివిజన్ పరిధిలోగల పాండురంగ పంక్షన్ హాల్ గల్లీ నుండి బైపాస్ కు వెళ్లే రహదారిని నేడు కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని సోమవారం రోజున బిజెపి నాయకులు , కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ మున్సిపల్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 20 ఏళ్లుగా ఆ ప్రాంతం మీదుగా రాకపోకలు కొనసాగించే ప్రజలను నేడు ఇబ్బందులకు గురి చేయడానికి ప్రయత్నిస్తున్నారనీ, . ప్రస్తుతం ఇక్కడి రహదారి స్థలం తమదేనంటూ కొందరు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని , ఈ విషయంపై లోగడ నేను అధికారులకు ఫిర్యాదు చేసి, సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టినందుకు నన్ను కూడా బెదిరించే ప్రయత్నం చేశారని మాసం గణేష్ ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఇక్కడి రహదారి ని తాజా మాజీ ప్రజా ప్రతినిధి అందదండలతో కబ్జా చేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారనీ, . పాండురంగ ఫంక్షన్ హాల్ నుండి బైపాస్ కి వెళ్లే రహదారిని కబ్జా కు గురి కాకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో తక్షణం తగిన చర్యలు తీసుకొని, స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని, రహదారి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు కోవాలని ఆయన డివిజన్ ప్రజల పక్షాన విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖ అధికారులను పిలిచి వెంటనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు.

# ట్యాక్స్ చెల్లించని 153 వాహనాలను సీజ్




**వికారాబాద్ (మన వెలుగు) మార్చి 03 :** వికారాబాదీ జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖలో ఫిబ్రవరి 2025 సంవత్సరం ఒక్క నెలకిగాను ట్యాక్స్ చెల్లించని 153 వాహనాలను సీజ్ చేసే 46,62,375 రూపాయల జరిమానాను ఒక్క నెలలోనే వసూలు చేయడం జిరిగిందని జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా ట్యాక్స్ చెల్లించని వాహనదారులు ఆన్ లైన్ లో లేదా మీసేవా ద్వారా ట్యాక్స్ చెల్లించాలని ఆయన తెలిపారు. ట్యాక్స్ చెల్లించనీ వాహనాల్లో ఎక్కువగా మధ్య, చిన్న వాహనాలు వాహనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్క వాహనదారుడు తమ వాహనాన్ని వారి మొబైల్ నెంబర్ కి లింక్ చేసుకోవాలని, తద్వారా వాహనానికి సంభందించిన సమాచారం, ఫిటెనెస్, రెన్యువల్, టాక్సీ పేమెంట్స్ మొదలగు సమాచారం మొబైల్ ఫోన్ ద్వారా పోందవచ్చని అయన ఆ ప్రకటనలో తెలిపారు.

# అస్తవ్యస్తంగా మారిన సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు

### - విద్యార్థినులను మానసికంగా వేధిస్తున్న ఉపాధ్యాయులు
### - వేధింపులు తట్టుకోలేక స్కూల్ బిల్డింగ్ పైనుంచి దూకిన 10వ తరగతి విద్యార్థిని తబిత


**వికారాబాద్ (మన వెలుగు) మార్చి 03 :** గత నెల 23వ తేదీన పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు ఈ క్రమంలో తోటి విద్యార్థినితో కలిసి ఒకే ప్లేట్లో తబిత భోజనం చేయడాన్ని చూసిన వైస్ ప్రిన్సిపల్ స్రవంతి తవితను అందరి ముందు నీ పద్ధతులు మార్చుకోవాలని ఇలాగే ఉంటే పై చదువులు చదవలేవని మందలించింది అంతేకాకుండా తబిత స్నేహితులను సైతం మీరు తబితతో స్నేహం చేస్తే చెడిపోతారని చెప్పడంతో వారు వెళ్లి సబితతో అదే విషయం చెప్పారు అది విన్న తబిత తట్టుకోలేక డార్మెంటల్ లోని మొదటి అంతస్తు నుండి దూకింది తీవ్ర గాయాలు అవడంతో పాఠశాల సిబ్బంది ఓ ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స చేయించి సమాచారాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సమాచారాన్ని అంతా పాఠశాల సిబ్బంది గోప్యంగా ఉంచారు ఇన్ని రోజులు విద్యార్థికి చికిత్స చేయించిన తల్లిదండ్రులు ఈరోజు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయురాలు అయినటువంటి స్రవంతి ని ప్రశ్నించారు అయినప్పటికీ మీ పాపదే తప్పు ఉందని అనడంతో విద్యార్థి సంఘాలును ఆశ్రయించడంతో పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఇంత పెద్ద సంఘటన జరిగినప్పటికీ జిల్లా స్థాయి అధికారులు ఎవ్వరు పాఠశాలను సందర్శించకపోవడం గమనార్హం చివరగా రాజకీయ నాయకులే జోక్యం చేసుకొని బాధితురాలి తల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయులను కూర్చోబెట్టి మాట్లాడారు విద్యార్థినితో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. పాఠశాల ప్రిన్సిపల్ తో సైతం మాట్లాడిన స్పీకర్ ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూసుకోవాలని చెప్పారు.

# బీఆర్ఎస్ నాయకుడికి కేసీఆర్ ఆర్థికసాయం



**ఖమ్మం (మన వెలుగు) మార్చి 03 :** బీఆర్ఎస్ నాయకుడు డోకుపర్తి సుబ్బారావుకి పార్టీ అధినేత కేసీఆర్ ఆర్థిక సాయం అందజేశారు. కొంతకాలంగా సుబ్బారావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కేసీఆర్ఆయన్ను ఎర్రవల్లిలోని తన నివాసానికి ఆహ్వానించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఆయనకు ధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 లక్షల చెక్కును అందజేశారు.ఖమ్మం జిల్లాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఖమ్మం టౌన్ మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు అయిన సుబ్బారావు.. కేసీఆర్‌కు వీరవిధేయుడిగా ఉన్నారు. సోషల్‌మీడియా వేదికగా కేసీఆర్ సందేశ్ పేరిట పార్టీ కార్యకలాపాలను ఆయన ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యానికి గురయ్యారు. ఈ క్రమంలోనే ఆయన్ను ఎర్రవల్లికి ఆహ్వానించి ఆయన వివరాలను తెలుసుకున్నారు. ఆర్థిక సాయం అందజేశారు. కాగా, ఆపదలో ఉన్న తనను ఆదుకున్న పార్టీ అధినేత కేసీఆర్‌కు సుబ్బారావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

# సోమనాథ్ ఆలయంలో ప్రధాని మోదీ పూజలు



**గుజరాత్ (మన వెలుగు) మార్చి 03 :** ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్‌లోని గిర్ సోమనాథ్ జిల్లాలోని సోమనాథ్ ఆలయాన్ని దర్శించుకున్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా ఆదివారం సోమనాథ్ దివ్యక్షేత్రాన్ని సందర్శించి.. ప్రత్యేక పూజలు చేశారు. తొలుత జామ్‌నగర్ జిల్లాలోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రమైన వన్‌తారాను సందర్శించిన మోదీ.. ఆ తర్వాత 12 జ్యోతిర్లింగాల్లో మొదటి జ్యోతిర్లింగమైన సోమనాథుడి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు ఆచరించారు.